పరుగో పరుగు

చాముండేశ్వరికి చాలా ఆనందంగా ఉంది. యిలా పెళ్లిళ్లకు రాక చాలా నెలలు అవుతోంది. అదీగాక ఎప్పుడూ బిజీగా ఉండే భర్త సదా శివానికి సెలవు గ్రాంట్‌కావడం, మరునాడు ఆదివారం కావడం మరింత ఆనందంగా ఉంది.

"చిన్నమ్మా... బాగున్నరా?"

'చి...న్న...మ్మా... ఈవిడెవరు?'

"నన్ను గుర్తు పట్టలేదా చిన్నమ్మా... నేను సావిత్రిని. సదాశివం చిన్నాయన మేనవదిన బిడ్డను... అంతా బాగుంద్రా"

"ఆ... బాగున్నాం"

"పిల్లలేం చదువుతుంద్రు?"

"బాబు ఇంజనీరింగ్, పాప ఇంటర్ చదువుతున్నారు"

"పిల్లలు వచ్చింద్రా"

"రాలేదు... వారం రోజులు సెలవులు వచ్చాయని అమ్మమ్మగారింటికి వెళ్లారు"

"అవునా?... అయినా నాకు మీతో పని... మీ పిల్లలతో గాదులెండి" డబ్బాలో రాళ్ళు పోసి ఆడించినట్లు నవ్వింది.

"తానెప్పుడూ ఈవిడను చూడలేదు. పైగా తనకంటే నాలుగైదు సంవత్సరాలు పెద్దగా కన్పిస్తున్న ఈవిడ తనను 'చిన్నమ్మా' అనడం ఏమిటి?"

"చిన్నమ్మా... డైరెక్ట్‌గా విషయంలోకి వస్తున్నాను"

అర్థంగానట్లు చూసింది చాముండేశ్వరి...

'క్రీమ్‌వాష్' అని నేను ఒక ప్రోడక్ట్ ఏజెన్సీ తీసుకున్నాను... అందులో యింటికి అవసరం పడే ప్రావిజన్స్ ఉంటాయి. ఐమీన్... కాఫీ పౌడర్, టీ పౌడర్... కాటన్ బండిల్స్... షేవింగ్‌కిట్... వాషింగ్ గ్రాన్యూల్స్... యిలా ఇంకా చాలా ఉన్నాయి. ఇవి ఎంత మంచివంటే..." అంటూ కళ్లు తిప్పుతూ చేతులు ఊపుతూ చెబుతూ ఎప్పటికో 'కామా' పెట్టింది.

అలాగే కళ్లార్పకుండా చూసింది చాముండేశ్వరి...

"మీకెంత లాభమో అర్థమైందిగా... యిది మీవరకే గాదు... తరతరాలకు లాభదాయకంగా ఉంటుంది... మీరెలాగైనా ఏజెన్సీ తీసుకోవాలి... మీకు యిప్పుడయ్యే ఎమౌంట్ 'ఓన్లీ సిక్స్ థౌజండ్' అంటూ మరో రికార్డువేసి, "మిమ్మల్ని ఎంతమాత్రం వదిలేది లేదు" అంటూ ఫుల్‌స్టాప్ పెట్టింది.

చాముండేశ్వరి తెగ ఇబ్బంది పడిపోయి, దూరంగా కన్పిస్తున్న సదాశివాన్ని చూపించింది.

"చిన్నాయనా" అంటూ ఎగురుకుంటూ వెళ్లింది సావిత్రి... 'ఇప్పుడాయన ఏం చేస్తారో చూడాలి'... నిన్నటి రోజు గుర్తుకొస్తూంటే పెళ్లికొచ్చిన తాలూకు ఆనందాన్ని మర్చిపోయింది చాముండేశ్వరి...

* * *

"ఏమిటి? యివన్నీ ఏమిటి? వందలకు వందలు తగలేసి వీటన్నిటితో షెల్ఫ్‌లను నింపటం గాదు... యిరుగుపొరుగు వాళ్లయితే ఏంటట? వాళ్లతో ఎప్పుడో ఏదో అవసరం పడుతుందేమో అని యివన్నీ కొనాలా? ఎందుకింత మొహమాటం?"

కోటమర్తి రాధాహిమబిందు

"అబ్బ... మొహమాటంగాదు... జిద్దులా పట్టుకుంటే ఏం చేయను?"

"జిద్దులా పట్టుకుంటే వదిలించుకుని పరిగెత్తుకురావాలి. ఈ డబ్బుతో మనకు పదిహేను రోజులకు వెచ్చాలు వస్తాయి. మనం మధ్య తరగతి కుటుంబీకులం అన్నది మర్చిపోయి స్టయిల్‌గా తీసుకొచ్చావా?" రంకెలేసాడు సదాశివం.

"అబ్బబ్బ... చిన్నగా మాట్లాడండి... వాళ్ళకు వినబడుతుంది. యింకా నయం యింతటితో వచ్చాను... 'క్రీమ్ వే ప్రోడక్టట" ఏజెన్సీ తీసుకోమని ప్రాణం తీసింది. వాటిని అమ్మాలట..."

"తట్టల్లో... బుట్టల్లో పెట్టుకుని కూరగాయలో... అన్నట్లుగా అమ్మాలటనా?"

"అహ... కాదు. తోపుడు బండి మీదట... వినరేం చెబుతూంటే... ఎంతసేపూ మీరే మాట్లాడతారా? నా మాట విన్పించుకోరా? ఆవిడేదో చాట భారతం చెప్పింది. నిజానికి నాకు అంత బాగా అర్థం కాలేదు కూడా. ఈ గోల ఎందుకులే అని ఓ ఐదువందల్లో యిదిగోయివి తీసుకొచ్చాను".

"వీటిని ఎవరికైనా అంటగట్టు" అన్నాడు సదాశివం.

"నేనా?... నేనెవరికి ఇస్తాను? అంత వాక్చాతుర్యం... తెలివికలతనం నాలో లేవులెండి. నేనలా బజారు పట్టుకుని తిరగలేను... యింటింటికీ వెళ్లి అడగనూలేను... అయినా మీకో విషయం చెప్పనా? పేరుకే ఏజెన్సీ ఆవిడ పేర్న తీసుకున్నది. సేల్స్ అంతా భజగోవిందం గారేనట" నవ్వుకుంటూ జడ తిప్పుకుంటూ వెళ్లిపోతున్న భార్యను కసిగా చూసాడు సదాశివం.

బెడ్ మీద పరిచిన 'క్రీమ్ వే ప్రోడక్ట్స్' అతన్ని చూసి కన్నుగీటాయి.

* * *



ప్రముఖ కవి ఎం.ఆర్.వి. సత్యనారాయణమూర్తికి రంజని-కుందుర్తి ఉత్తమ కవితా పురస్కారాన్ని అందజేస్తున్న ప్రముఖ కవి శీలా వీర్రాజు. ప్రక్కన రంజని కుందుర్తి అధ్యక్షులు గరికపాటి చంద్రశేఖర్ వున్నారు.

క్యారీ బ్యాగ్ ఊపుకుంటూ వస్తున్న భర్తను చూసి రాబోతున్న నవ్వుని పెదాల వెనుకే దాచుకుంటూ నిన్నటి రోజు నుంచి ఈ క్షణంలోకి వచ్చేసింది చాముండేశ్వరి.

"నన్ను ఏదేదో అన్నారు యివన్నీ ఏమిటి?"

"పద... త్వరగా వెళ్లిపోదాం" కంగారుగా అన్నాడు సదాశివం.

పాపం... మీ కూతుర్ని యింటికి పిలవరూ... అదే సావిత్రిని..."

"నీ వ్యంగ్యం యింటి దగ్గర. యిక్కడగాదు... ఏదో పాత చుట్టరికంలే... యిక్కడైతే జనాలు బాగా దొరుకుతారని, అంటగట్టొచ్చని వంద కిలోమీటర్లు ప్రయాణం చేసి వచ్చింది... యిప్పుడే ఇంకో పెద్ద బ్యాచ్ దిగింది... వాళ్ళు మరీ మా దగ్గరి బంధువులు... అంతా షాపరు బ్యాగులు... సూట్‌కేసులూ పట్టుకుని దిగారు. ఒక్కొక్కరి దగ్గర ఒక్కోటన్నా కొనాల్సి వస్తుంది... పద వెళ్లిపోదాం. యివాల్టికి ఈ క్షవరం చాలు"

"మరి భోజనం..."

"చెరో ముప్పయి పెట్టి హోటల్లో తిందాం పద... అబ్బ విన్పించుకోవేం? త్వరగా పద"

"యింతకూ ఎంత?" క్యారీబాగ్‌నే చూస్తూ గారాలు పోయింది.

"ఎనిమిదివందలు" అరిచినట్టుగా అన్నాడు సదాశివం.

* * *

వారం రోజుల వరకూ పిల్లలు రారు. ఎలా గడపాలో అని బోర్ ఫీలవుతున్న చాముండేశ్వరి ముఖం కనకదుర్గ రాకతో కళకళలాడిపోయింది. అదీ కొన్ని క్షణాలే... ఆ తర్వాత మరికొన్ని క్షణాల్లోనే ఆవిడకు బందీ అయిపోయి. తలుపులకు తాళం వేసి ఆమెను అనుసరించింది.

"నువ్వు ముందు, నేను వెనుక" అంటూ నాలుగడుగులు వెనక్కు వేసి చాముండేశ్వరి చేయి పట్టుకుంది కనకదుర్గ ఎంతో ప్రేమగా... అయిష్టంగానే వెనుక వీధిలోకి నడిచి, అంత కంటే అయిష్టంగానే మునివేళ్లతో తలుపులు తట్టింది... తలుపులు తెరుచుకున్నాయి.

"రండి... రండి... నేనే సాయంత్రం మీ యింటికి రావాలనుకుంటున్నాను... అన్నట్టూ వీరెవరూ?... ఏంటీ ఊరెళుతున్నారా?" కాళింది ముఖం వెలిగిపోగా ప్రశ్నల మీద ప్రశ్నలు వేసింది.

"లేదండీ... మీ యింటికనే వచ్చాం. వీరి పేరు కనకదుర్గ... నాకు అత్తయ్య వరుస అవుతారు. అత్తయ్యా వీరు కాళింది. వారేమో చలపతిగారు... వీరి హజ్బెండ్" అంటూ పరిచయాలు చేసింది.

కనకదుర్గ చనువుగా లోపలికి దూసుకొచ్చి, చేతిలో షాపర్ సూట్‌కేస్‌ని "అమ్మయ్యా' అంటూ క్రింద పెట్టింది... కాళింది, చలపతి ఆశ్చర్యపోయేలోపే కనకదుర్గ మొదలు పెట్టింది... 'కామ్‌వే' ప్రోడక్ట్స్ గురించి గుక్కతిప్పుకోకుండా చెప్పింది...

"మావాడు రాగానే వాడితో మాట్లాడి, ఏజెన్సీ తప్పక తీసుకునేలా చేస్తాను... ఏం ఈశ్వరీ నువ్వు మాట యివ్వకపోయినా యిచ్చావనే అనుకుంటున్నాను... మీరెవ్వరూ పరిచయం లేరుగదా... తనకోసారి మరోసారి చెప్పటం ఎందుకులే అని తననే రమ్మన్నాను... నాకూ కల్సివస్తుంది గదా... కాస్త అటువాళ్లను, యిటువాళ్లనూ పిలుస్తారా... మీలో మీకు గొడవలు, పడకపోవటాలూ ఉంటే చెప్పండి. నేనే

వెళ్తాను"

చలపతి, కాళిందీ ముఖాముఖాలు చూసుకుని, లోపలికి పరిగెత్తుతున్నట్లుగా వెళ్లి రెండు షాపర్లు... రెండు సూటుకేసులూ తెచ్చారు.

"మీది కామ్‌వే... అది చాలా నెమ్మదిగా జనాల్లోకి వెళ్తుంది... మావన్నీ 'ధనాధన్ ప్రొడక్ట్స్'. యిద్దరం చూడముచ్చటగా చెరో ఏజెన్సీ తీసుకున్నాం... యిప్పటికే ఎంతోమందిని చేర్పించాం... చెబితే నమ్మరు. యిప్పటికే కమీషన్‌గా చెరో పదిహేనువేలు వస్తున్నాయి. మావన్నీ పౌడర్స్... షాంపు పాకెట్ అంత ఫేషియల్ పౌడరే ఉంటుంది. అది పల్లీగింజ అంత అరచేతిలో వేసుకుని రెండు డ్రాప్స్ కొబ్బరి నీళ్లు వేసి పేస్ట్ చేసి ముఖానికి రాసుకోవాలి... రెండు నిమిషాల్లో మీ ముఖంలోకి యింకిపోయి, మీరు ఊహించని మార్పులు తెస్తుంది. యిక చూసుకోండి మీ అందం... ధర... వంద రూపాయలు. యిక ఈశ్వరిగారూ... మీ వాడు మరీ దబ్బణంలా ఉంటాడు గదా... మా దగ్గర యింగువ డబ్బా అంత ఓ చిన్న గాజు సీసా ఉంటుంది. విషయం చెప్పి చూపిస్తాను. రోజూ నిద్రపోయే ముందు ఓ చిటికెడు నోట్లో వేసుకుని చప్పరిస్తే చాలు... అలా నాలుగు సీసాలు వాడాడనుకోండి... గుండ్రంగా తయారవుతాడు... దాని ధర పదిహేడు వందల యాభై..."

"యిదేం ఊరింపు కాళిందీ... వాళ్లకు ప్రోడక్ట్స్ అన్నీ చూపించు" అన్నాడు చలపతి...

కనకదుర్గ మాటలు ఆపి, పరిగెత్తుతున్న ప్రవాహంలా తన ప్రోడక్ట్స్ గురించి, అవిచేసే అద్భుతాల గురించీ అనర్గళంగా చెప్పసాగింది కాళింది. కనకదుర్గ కూడా ఏమీ తక్కువ అమ్మ లేదు. పైగా ఎంతో అనుభవజ్ఞురాలు... ఎలా చెప్తే వాళ్లు నీరసపడిపోయి, తప్పదన్నట్లుగా కొంటారో ఆవిడకు బాగా తెలుసు... కానీ ఆవిడ టెక్నిక్స్ ఏవీ ఆ భార్యాభర్త దగ్గర పనిచేయలేదు. పైగా లోకల్, నాన్‌లోకల్ అంటూ మాటమార్చి 'అసలు మా ఏరియాలోకి మిమ్మల్ని ఎవరు అడుగు పెట్టనిచ్చారు?... బంధువుగా వస్తే మాంచి విందుభోజనం చేసి వెళ్లండి... అంతేగానీ ఈ ఏరియాలో యిలా ఇల్లు ఇల్లూ తిరిగితే ఊరుకునేది లేదు. మా బిజినెస్‌ని డౌన్ చేస్తారా?' అన్నారు కోరస్‌గా...

కనకదుర్గ దుర్గావతారం ఎత్తింది... యిద్దరూ భీకరంగా అరుచుకున్నారు... చలపతి దిక్కులు చూసాడు బేలగా... చాముండేశ్వరి భీతితో గుడ్లప్పగించి చూసింది... అవమాన భారాలతో ఒకరి ప్రోడక్ట్స్‌ని మరొకరు చేతుల్లో సత్తువ ఉన్నకొద్దీ రాళ్లలా విసురుకున్నారు.

* * *

చాముండేశ్వరి, సదాశివానికి ఎక్కడికైనా వెళ్లాలంటే భయం పట్టుకుంది. ఎవరైనా యింటికి వచ్చినా భయపడుతూనే ఉన్నారు. ఇంట్లో పిల్లల సందడి లేకపోవడంతో ఆ రోజు మరీ బోర్‌గా ఫీలై సినిమాకెళ్లారు... అక్కడా ఆ బాధ తప్పలేదు... యింటర్వెల్‌లో షాపర్‌తో ఒకావిడ వచ్చింది.

"మావి 'ఓం' ప్రోడక్ట్స్... మీ ఊహకు అందనంత గొప్పగా ఉంటాయి మా ప్రోడక్ట్స్... మీ అడ్రస్ చెప్పండి. రేపు వివరాలు మరిన్ని చెబుతాను. మనం ఏం చేయనక్కర్లేదు... సింపుల్‌గా ముగ్గుర్ని చేర్పిస్తే చాలు... వాళ్ల చావు వాళ్లు చస్తారు... మనకు కమీషన్ వస్తుంది" అంటూ గబగబా చెప్పి, బలవంతంగా అడ్రస్ తీసుకుని మరో సీటు దగ్గరకు వెళ్లిపోయింది.

ఆ తరువాత సినిమా సరిగా చూడలేకపో



యారు చాముండేశ్వరి, సదాశివం.

తెల్లవారి 'మా ఫ్రెండ్ యింట్లో నిశ్చితార్థం... అక్కడ యిట్లాంటి చిరాకులేవీ ఉండవులే' అంటూ భార్యను బలవంతంగా బయల్దేరదీశాడు సదాశివం... కానీ అతని ఊహ తప్పయింది. అక్కడ ఆడపడుచు హోదాలో ఉన్న వకుళాదేవి ఒక ఫిట్టింగ్ పెట్టింది.

"నిశ్చితార్థం రోజున ఆడపడుచు కట్నం క్రింద ఏం కోరతానన్నది సస్పెన్స్‌గా ఉంచాను గదా! దాన్ని డిక్లేర్ చేస్తున్నాను. నేను 'ఓం' ప్రోడక్ట్స్‌కి ఛీఫ్ ఆర్గనైజర్ని... కొంతమంది 'ఓం' పేరుతో డూప్లికేట్సుని అమ్ముతున్నారు. దయచేసి మోసపోకండి. నాకు ఆడపడుచు కట్నం క్రింద ఓ నలభైమందిని చూపించండి. వారంతా ఏజెన్సీ తీసుకుంటే చాలు".

అంతే...

సదాశివం, చాముండేశ్వరి ట్రింగ్‌న మాయమైపోయారు.

* * *

బాస్ చింతచిగురులా దూస్తూంటే మౌనంగా ఉండిపోయాడు సదాశివం.

"ఏమయ్యా... ఏవేవో ప్రోడక్ట్స్ కొంటున్నావట... మూడు నాలుగు ఏజెన్సీలు తీసుకున్నావట..."

"నేనా?"

"ఆ... నువ్వే... అంతా అంటున్నారు... నేనే అంత పాపం చేశానా? ఆఫీసులో అంతా తీసుకున్నారు... నువ్వూ తీసుకోవాలి... ముందు ముందు నాకనునస్నల్లో ఉండాల్సిన వాళ్లు మీరు... నా అండ మీకెంతో అవసరం. వింటున్నావా?"

సదాశివానికి పిచ్చికుక్క కరిచినట్లయింది. వెంటపడి పరిగెత్తించి పరిగెత్తించి చోద్యం చూసి

నట్లుగా అయింది.

నువ్వు మంచి టాక్టివ్ పర్సన్‌వి. యిందులో నీ మిసెస్‌ని కూడా యిన్వాల్వ్ చేయి... పట్టు పడితే ఓ పట్టాన వదలరు... ఆ అనుభవం ప్రతి భర్తకూ ఉంటుందనుకో... నీకు మంచి కమీషన్ ఉంటుందయ్యా... నువ్వు చేర్పిస్తున్న కొద్దీ నీ కమీషన్ తారాజువ్వలా దూసుకుపోతుందయ్యా. రియల్లీ... అయామ్‌సారీ... యింతకూ నా ప్రోడక్ట్ పేరు చెప్పలేదు గదూ... 'ఫైన్ ప్రోడక్ట్...' నా భార్య పేరు మీద తీసుకున్నాననుకో... ఎన్నాళ్ళు యిలా మిడిల్ క్లాస్‌లో ఉంటావ్...? దీనితో ఒక్కోస్థాయిలో ఒక్కొక్క కమిషన్ వస్తుంది. అన్నట్టు ఓ మంచి ట్రిప్ కూడా ఉంటుంది. అదే... చెప్పానుగా నువ్వొకస్థాయికి వెళ్లినప్పుడు సౌత్ ఆఫ్రికా టూర్ ఉంటుంది".

"యింతవరకూ ఎవరైనా వెళ్లారా సార్?"

"ఆ... వెళ్లారు"

"అయితే బహుశా మళ్లీ రాకపోవచ్చు" గొణిగాడు సదాశివం... "యింకా బాగా చేస్తే టాప్‌లెవల్... అంటే చంద్రుడి దగ్గరికి కూడా పంపిస్తారు. సాయంత్రం ఓ సారి యింటికిరా... అన్నట్లు నీ భార్యను తీసుకురావడం మర్చిపోకు... మరేం లేదయ్యా... ఈ నెలలో టార్గెట్ కంప్లీటు చేస్తే అండమాన్ టూర్ ఉంటుంది" యికిలించాడు.

'అండమాన్ బదులు ఏ సహారా ఎడారికో తీసుకుపోతే మా దరిద్రం పోతుంది' గొణుక్కుంటూ మరోసారి విష్ చేసి బయటపడ్డాడు సదాశివం".

* * *

"జనాలకి ఎందుకండీ యింత డబ్బు పిచ్చి పట్టింది? ఉన్న వాళ్లు అని లేదు, లేనివాళ్లుఅని లేదు... అంతా ఎగబడిపోతున్నారు. అమ్మేవాళ్ళు ఎక్కువైతే యిక కొనేవాళ్లు ఎవరు? పుట్టకొక్కుల్లా పుట్టుకొస్తున్నాయి రకరకాల ప్రోడక్ట్స్... పైగా తీసుకోకపోతే కోపాలు... నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి సగటు మనిషి తన జీవితాన్ని ఎంత భారంగా లాక్కొస్తున్నాడు?... ఛీ ఛీ... ఎందుకర్థం చేసుకోరు వీళ్లు? వాళ్ల పబ్బం గడిస్తే సరిపోతుందా? వీటివల్ల ఎన్ని బంధుత్వాలు దెబ్బతింటున్నాయి? ఎన్ని ఫ్రెండ్‌షిప్‌లు బలి అయిపోతున్నాయి... ఏంటండీ అలా ఉన్నారు? నేను యింతగా మాట్లాడుతుంటే మీరేంటి అలా శూన్యంలోకి చూస్తున్నారు? ఏమండీ... ఏమండీ..." భుజాన్ని కుదిపి, వంగి ముఖంలోకి చూసింది చాముండేశ్వరి.

"ఐడియా..." వెలుగుతున్న ముఖంతో చిటికేశాడు సదాశివం...

అర్థంకాలేదు చాముండేశ్వరికి.

"రేపే మనమూ ఓ ప్రోడక్ట్ పెట్టబోతున్నాం"

"మనమా? యింకా నయం. పిల్లాడి యిం

మిల్క్ బూత్ ఇంకా తెరవలేదు. అప్పటికే చాంతాడంత క్యూ ఉంది. అప్పుడే వచ్చిన ఓ వ్యక్తి గబగబా నడుచుకుంటూ క్యూ ముందు వైపుకి వెళ్లడాన్ని గమనించిన జనం కేకలు వేస్తూ అతన్ని వెనక్కి తోసేసారు. ఆ వేగానికి క్రింద పడిపోయిన ఆ వ్యక్తి లేచి, బట్టలకంటిన దుమ్ము దులుపుకొని మళ్లీ ముందుకి వెళ్ళబోయాడు. జనానికి కోపం వచ్చి ఇంకా వేగంగా లాగి పడేసారు. అలా నాలుగుసార్లు జరిగిన తరువాత ఆ వ్యక్తి కోపంగా అన్నాడు. "ఇలా అయితే ఇవాళ మిల్క్ బూత్ తెరవనంతే..."



జనీరింగ్ చదువువెళ్లాలి. పిల్ల యింటర్ చదువు వెళ్లాలి... అదీ ఒక్క జీతం మీద..."

"హుష్... గోడకు చెవులు ఉంటాయి ఖచ్చితంగా... యిలాంటి విషయాలు గోడనుంచి డైరెక్ట్‌గా వాళ్ల మెదళ్లలోకి వెళ్తాయి... సో... మెల్లగా చెప్తానువిను... మనం 'స్మార్ట్ ప్రోడక్ట్స్' అని ఓ కొత్త ప్రోడక్ట్‌ని సృష్టించి నామకరణం చేస్తున్నాం... నిజానికి మనం ఏవీ కొనం... ఏవీ అమ్మం... బాంబును కాళ్ల దగ్గర పెట్టి వెలిగించే ప్రయత్నం చేస్తాం... అర్థమయిందా? ఎవరు యింటికి వచ్చినా, మనం వెళ్లినా మన స్మార్ట్ ప్రోడక్ట్స్ కొనమని, ఏజెంటుగా ఉండమని వాళ్లు మనకు తిరిగి కనబడని విధంగా నానా హింసపెడతాం... యిక నోరెత్తరు - అమ్మా... మనతో ఆడుకుంటారా? హ... అంత వెర్రిపప్పలు యిక్కడెవ్వరూ లేరు... మనకు క్రీమ్ పూస్తారా? యిప్పుడు మా బాస్ యింట్లో ఉండడు... పద... మా బాస్ మిసెస్‌ని 'కాకా' పడదాం... ప్రారంభం అక్కడి నుంచే అంటూ వికటాట్టహాసం చేసాడు సదాశివం...

"ఏమండీ..."

"హు... ఎక్కడికీ వెళ్లే ఆశలేదు... ఎక్కడా ప్రశాంతంగా ఉంటామన్న నమ్మకం లేదు... ఒక్క మనిషి చుట్టూ యింతమంది చేరి ప్రోడక్ట్స్ పేరుతో యింతగా భయపెట్టి మన చేత పరుగులు తీయిస్తారా?... కాచుకోండి జనాల్లారా... నృసింహఅవతారంలో నేను, ఆదిశక్తి అవతారంలో మా ఈశ్వరి మీ మధ్యకు వస్తున్నాం... యిక పరుగులు తీయటం మీపని... వెనక మేము తరుముతూంటే ఎంతని పరిగెడతారు? ఆగిపోతారు ఖచ్చితంగా... అప్పుడు మీరంతా మాకు బందీలే"... పట్టలేని ఆనందంతో పెద్దగా అరిచాడు.

"యింక ఆపండి మీ సోది... ముందు మీరు పరిగెత్తండి. మీ బాస్ మిసెస్ వస్తోంది" పళ్లబిగువున అతని వాక్ప్రవాహానికి ఆనకట్ట వేసింది చాముండేశ్వరి.